క్లుప్తంగా

బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం



అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్లులో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సంస్థ సభ్యుడు బండారి రమేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, మన పరిసర ప్రాంతాలలో బాల్యవివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పూజారులు శ్రవణ్ ఆచార్య, ప్రశాంత్ ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

మార్షల్‌ఆర్ట్స్‌తో ఉపయోగాలు



బెల్టులు పొందిన విద్యార్థులతో ఎస్‌ఐ రామకృష్ణ

నల్లగొండ టూటౌన్ : తైక్వాండో, మార్షల్‌ఆర్ట్స్‌తో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని నల్లగొండ జీఆర్‌పీ ఎస్‌ఐ రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో తైక్వాండో రాష్ట్ర స్థాయి బెల్టు గ్రేడింగ్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులకు ఆయన బెల్టులు అందజేసి మాట్లాడారు. బాలికలు తప్పకుండా ఇలాంటి విద్యలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కోచ్ చింత అనిల్‌కుమార్, నాగిళ్ల రమేష్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు

చండూరు : మండల కేంద్రంలో నిరుపేదలకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, గాంధీజీ పాఠశాల డైరెక్టర్ నరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కోడి ప్రీతి, కోడి శృతి, వివేక్, ధీరజ్, యాదయ్య, యాదగిరి, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌ఈఈయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలు



జెండా ఎగురవేస్తున్న విద్యుత్ కార్మికులు

మునుగోడు : మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట టీఎస్‌ఈఈయూ ఆధ్వర్యంలో శనివారం మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్‌ఈఈయూ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ 327 అధ్యక్షుడు యం.సురేష్, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు కె.సమ్మిరెడ్డి, కార్యదర్శి పాండు, పెరమాండ్ల నర్సింహ, శంకరయ్య, నర్సింహ, నాగయ్య, స్వామి, వెంకటరమణ, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వసతులు కల్పించాలి

చండూరు : ఉపాధిహామీ పనులకు వెళ్లే కూలీలకు పనిప్రదేశంలో అన్ని వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నర్సింహ అన్నారు. శనివారం మండలంలోని పుల్లెంల గ్రామంలో ఆయన ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు మంచినీటి వసతి, మెడికల్ కిట్లు, పార, గడ్డపార అందించాలని డిమాండ్ చేశారు. కూలీలకు 200రోజులు పనికల్పించి కనీస వేతనం రూ.700 ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జానివియా, ఊషయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, సంజీవ, కూలీలు సత్తయ్య, వెంకన్న, లింగయ్య, భిక్షపతి, కనకమ్మ, అంజమ్మ, పద్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీ హెచ్‌ఎస్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల వెలువడిన పదోతరగతి ఫలితాలలో మండల స్థాయి ర్యాంకులు సాధించారు. దీంతో శనివారం ఆ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 540 మార్కులు సాధించిన కంకల శిరీష, 527 మార్కులు సాధించిన అన్నబోయిన సంజన, బంధారపు అక్షిత (517), అబ్దుల్ ఖాజా ఖదీర్ (513), బల్లూరి మోక్షిత(506) లను పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఆవుల నాగరాజు శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు ఉన్నా... పనులు సున్నా

- గుంతలమయంగా కోతులారం-కొంపల్లి రోడ్డు
- మరమ్మతులకు 2023లో రూ.2.54కోట్ల నిధులు మంజూరు
- టెండర్ దక్కించుకుని పనులు ప్రారంభించని కాంట్రాక్టర్



గుంతలమయంగా మారిన కోతులారం-కొంపల్లి వెళ్లే రోడ్డు

మునుగోడు : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదు అన్నట్లు ఉంది మండలంలోని కోతులారం - కొంపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పరిస్థితి. ఎప్పుడో 15 ఏళ్ల క్రితం వేసిన రోడ్డుకు తిరిగి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆ రోడ్డు పూర్తిగా ధ్వసమై ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో గజానికి ఒక గుంత చొప్పున రోడ్డు అంతా భారీ గుంతలు ఉండడంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపే వాహనదారులు నిత్యం అనేక అవస్థలు పడుతున్నారు. అలా గత ఐదేళ్ల నుంచి వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులకు గత రెండు ఏళ్ల క్రితం నిధులు మంజూరు చేయించారు. కానీ ఆ రోడ్డు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు.

2023లో ఎంఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.2.54కోట్లు మంజూరు..

మండలంలోని కొంపల్లి నుంచి కోతులారం గ్రామం వరకు 5కిలోమీటర్ల దూరం ఉన్న ఆ రోడ్డుతో పాటు కోతులారం నుంచి చల్మెడ గ్రామం వరకు ఉన్న మరో 5కిలోమీటర్లు మొత్తం 10కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు 2023లో ఎంఆర్‌ఆర్ నిధుల నుంచి రూ.2.54కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఆ పనులు చేయించేందుకు అధికారులు 2024లో టెండర్ పిలువుగా నాంపల్లి మండలానికి చెందినా ఓ కాంట్రాక్టర్ టెండర్‌లో పాల్గొని దక్కించుకున్నారు. ఆ వెంటనే ఆ పనిని అగ్రిమెంట్ చేసుకోవాలని సంబంధిత అధికారులు సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు పంపినా ఇప్పటివరకు అగ్రిమెంట్ చేసుకోలేదు. టెండర్ పూర్తయ్యి దాదాపు 8నెలలు గడిచినా సంబంధిత కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని టెండర్ రద్దు చేసి నూతనంగా టెండర్ పిలిచి పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణం ప్రాణసంకటంగా మారుతుంది



“మా గ్రామానికి వెళ్లే రోడ్డు ఐదు ఏళ్ల క్రితమే పూర్తిగా ధ్వసమైయింది. దీంతో ఆ రోడ్డులో రాకపోకలు సాగించాలంటే ప్రాణసంకటంగా మారుతుంది. వాహన చొదకులు అదుప్పు తప్పి కిందపడి గాయాల పాలవుతున్నారు. నూతన టెండర్ పిలిచి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలి.

– జాజుల పారిజాత, కోతులారం మాజీ సర్పంచ్

కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు



“కోతులారం నుంచి కొంపల్లి రోడ్డు అలాగే చల్మెడ నుంచి కోతులారం వరకు ఉన్న 10కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు రూ.2.54కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ పనులు చేసేందుకుచేందుకు ఓ కాంట్రాక్టర్ టెండర్ దక్కించకున్నారు. ఆ పనిని అగ్రిమెంట్ చేసుకోవాలని నోటీసు ఇస్తే అతడు ముందుకు రావడం లేదు. త్వరలో మరో నోటీసు ఇచ్చి పనులు మొదలుపెట్టిస్తాం.

– పి.సతీష్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ

ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మర్రిగూడ : దేశంలో జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల శనివారం మండల కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి ఆకారపు రమేష్ మాట్లాడారు. దేశాన్ని 78ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజలను నిలువునా దోచుకున్నారని, బీసీల పట్ల ప్రేమ ఉన్న ప్రధాని మోదీ దేశంలో ఓబీసీల కోసం కులగణన చేపడుతున్నట్లు తెలిపారు. బీసీలందరు ప్రధాన మంత్రికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్, పందుల రాములు, శ్రీనివాస్‌రావు, గ్యార యాదగిరి, జిల్లాకుల సైదులు, సిలివేరు వెంకటేష్, ప్రదీప్‌రెడ్డి, నరసింహాచారి, పంగ యాదయ్య, రావుల రమేష్, సైదులు, యశ్వంత్, మహమ్మద్ సయ్యద్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉపాధి, వైద్య సాధనే సంఘం ఎజెండా

మునుగోడు : రాష్ట్రంలోని యువతీ, యువకులకు అందాల్సిన విద్య, ఉపాధి, వైద్య సాధనే ప్రధాన ఎజెండాగా ఏఐవైఎఫ్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ సంఘం 66వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఎదుట ఆ సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ భవిష్యత్‌ని తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యుడు పుల్కరం అంజనేయులు, నాయకులు బొల్గూరి వంశీకృష్ణ, ఈదులకంటి కైలాస్‌గౌడ్, తిరందాసు శ్రీనివాసులు, సంపంగి కోటి, తిరిపారి శేఖర్, తాజ్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఏఐవైఎఫ్ జెండా ఎగురవేస్తున్న వెంకటేశ్వర్లు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



శాలిగౌరారం : మాట్లాడుతున్న సీఐ కొండల్‌రెడ్డి



కనగల్ : మాట్లాడుతున్న సీఐ ఆదిరెడ్డి

శాలిగౌరారం : ప్రజలను సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంగమర్తి గ్రామంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వాడకం, రోడ్డు ప్రమాదాల నివారణ, చేతబడి, మూఢనమ్మకాలపై శనివారం రాత్రి పోలీసు కళాజాత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో రాత్రి వేళల్లో దొంగతనాలు అధికంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఆరుబయట, ఇళ్ల పైకప్పులో నిద్రించేవారు తమ ఇళ్లకు తాళాలు వేసుకొని నిద్రించాలన్నారు. అనంతరం పోలీసు కళాజాత బృందం ఆయా అంశాలపై కళారూపంలో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సైదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

కనగల్ : మండలంలోని పర్వతగిరి గ్రామంలో శనివారం పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు అంటరానితనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఆదిరెడ్డి మాట్లాడారు. దురాచారాలను రూపుమాపాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా తమ కెరీర్ మీద దృష్టి పెట్టాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పి.విష్ణుమూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పోలీసు కళాజాత బృందం సభ్యులు ఆటపాటలతో అలరించారు.

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేసిన అనంతరంఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అవుట రవీందర్, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్‌రెడ్డి, గంజి నాగరాజు, పల్లె నగేష్, పి.సరిత, స్వప్న, పెండెం రాములు, యోగానందం, శ్రీవాణి పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: సమ్మె నోటీసు అందజేస్తున్న దండంపల్లి సత్తయ్య

తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ఏటకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 12లక్షల మంది రవాణా రంగ కార్మికులు పనిచేస్తున్నారని వారందరి సంక్షేమం కోసం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా, పెన్షన్, ఆరోగ్య బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పెంజర్ల సైదులు, అద్దంకి నరసింహ, నవీన్ పాల్గొన్నారు.



కేతేపల్లి : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నారి అయిలయ్య

కేతేపల్లి : ఉపాధిహామీ చట్టరక్షణకై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె, బంద్‌లో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఇనుపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి లూర్దు మారయ్య, గ్రామ అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య, తూముల మణెమ్మ, మీసాల లక్ష్మమ్మ, పుట్ల ఎల్లమ్మ, యశోధ తదితరులు ఉన్నారు.

6,7న ఉచిత క్రికెట్ క్యాంప్

నకిరేకల్ : పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ నెల 6 ,7తేదీల్లో ఉచిత క్రికెట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అమీనుద్దీన్, కోచ్ కారంపుడి సాయికుమార్ శనివారం తెలిపారు. ఈ క్యాంప్‌కు 8ఏళ్ల నుంచి 19సంవత్సరాల వయస్సు గల వారు పాల్గొనాలని కోరారు.

ముగిసిన కార్యదర్శుల శిక్షణ

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ ముగిసింది. ఈ శిక్షణలో సమాచార హక్కు చట్టం, మహిళా సాధికారిత, బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.వెంకయ్య, అధికారులు పాల్గొన్నారు.

కేతేపల్లి తహసీల్దార్‌గా సత్తార్

కేతేపల్లి : మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న సత్తార్ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల తహసీల్దార్‌గా పూర్తి బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి బదిలీపై దేవరకొండకు వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్తార్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో టెంట్ ఏర్పాటు



కొనుగోలు కేంద్రంలో టెంట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు

మర్రిగూడ : మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో శనివారం సాక్షి దినపత్రికలో 'కొనుగోలు కేంద్రాల్లో వసతులు ఏవి'కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన జిల్లా డీసీఓ వెంకటేష్, తహసీల్దార్ బక్క శ్రీనివాసులుతో కలిసి అన్ని కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతుల కల్పనకు చొరవ చూపని వారిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. దీంతో మండలంలోని యరగండ్లపల్లి కేంద్రంలో టెంట్ ఏర్పాటు చేయించి రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వారి వెంట ఏపీఎం వెంకట్, సీసీలు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే

చండూరు : ఎప్పటికీ పేదల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య అన్నారు. శనివారం మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో నిర్వహించిన మే డే ఉత్సవాలలో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ బోయపల్లి భిక్షమయ్య, మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, గ్రామ కార్యదర్శి పల్లె నర్సింహ, కార్యవర్గ సభ్యులు కర్నాటి వెంకటేశం, నాయకులు బోయపల్లి శివలింగయ్య, షేక్ హమీద్, పల్లె శంకర్, పల్లె మల్లేశ్, రమేష్ పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

నకిరేకల్ : నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని సంఘం మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత అభ్యర్థి కొండ జానయ్యగౌడ్ ఖండించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై తప్పుడు ఆరోపణలతో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కరపత్రాలు పంపిణీ చేయడాన్ని ఖండిస్తున్నానని, ఈ ఆరోపణలపై నేడు స్థానిక మెయిన్ సెంటర్ గీత కార్మికులతో బహిరంగ చర్చ నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల సంఘం ఎన్నికల్లో రాజకీయంగా నన్ను, నాప్రతిష్టను దెబ్బతీసేందుకు కట్ర పన్ని కుల సంఘంలో చిచ్చుపెట్టి పోటీలో ఉన్న మరో వర్గం వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నాపై ముద్రించిన తప్పుడు కరపత్రాలపై కలెక్టర్‌కు, సంబంధిత ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశానని అన్నారు. సమావేశంలో వెంకటనారాయణ, యాదగిరి, కొండ శ్రీను, రవి, వెంకన్న, అచ్చమ్మ సుగుణమ్మ ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



నకిరేకల్ : మురళీమోహన్‌ను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నకిరేకల్ : బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికై న గర్రె మురళీమోహన్‌ను శనివారం ఆయన స్థానికంగా సన్మానించారు. అనంతరం ఆమన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రాబోతుందన్నారు. ఇప్పటి నుంచి కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నేతలు కట్ట సుధాకర్‌రెడ్డి, మండల వెంకన్న, బండ మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బుడిగే సైదులు, పిట్టల వెంకట్, మల్లేబోయిన శ్రీనివాస్, గుండాల నరేష్, శ్రవణ్, గుడుగుంట్ల సాయన్న, సైదులు, విక్కి తదితరులు పాల్గొన్నారు.

మనోహర్‌రెడ్డికి ఎంపీ సన్మానం

చండూరు : మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బొబ్బల మురళీమనోహర్‌రెడ్డిని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఆయన గతంలో అటల్ బిహారీ వాజ్‌పాయ్‌తో కలిసి పనిచేసినందుకు గాను ఆయన శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకుడు దోనూరు వీరారెడ్డి, బీజేవైఎం నాయకుడు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుడు రవీందర్ పిల్లలను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

చిట్యాల : మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన లారీడ్రైవర్ బొమ్మగోని రవీందర్(42) గుండెపోటుతో ఈ నెల 1న మృతి చెందాడు. దీంతో మృతుడి భార్య రజిని, ఇద్దరు పిల్లలను శనివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ తరపున మృతుడి కుటుంబ సభ్యులకు రూ.లక్ష 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహాగౌడ్, శ్రీనువాస్‌గౌడ్, రామచంద్రం పాల్గొన్నారు. మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన పంతంగి ముత్యాలు ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుమారుడు గణేష్‌కు ఫ్రెండ్స్ యూత్ తరపున రూ.30వేలు అందజేశారు.

ఎమ్మెల్యే గృహ ప్రవేశానికి ప్రముఖుల హాజరు



కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నకిరేకల్ : పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం తెల్లవారుజామున నూతన గృహ ప్రవేశం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నూతన నివాసంలో హోమం, సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ హాజరై ఎమ్మెల్యే వీరేశంకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎమ్మెల్యే వీరేశం దంపతులు సాదరంగా స్వాగతం పలికారు. వేడుకలకు హాజరైన వారిలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ, టీపీసీసీ నేత దైద రవీందర్, మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, నేతలు కొండేటి మల్లయ్య, పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తుల అరెస్ట్

కేతేపల్లి : ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తామని మాయ యాటలు చెప్పిన ఇద్దరు వ్యక్తులను మండల పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాసనగోడు గ్రామానికి చెందిన చెరుకు రోశయ్య, అతడి బంధువైన మండలం పిల్లలమర్రి గ్రామానికి చెందిన చందుపట్ల వెంకటరమణ ఇద్దరు కలిసి ఇనుపాముల గ్రామానికి చెందిన మంద విజయలక్ష్మి, చింతమల్ల మమతను జెడ్పీ ఉన్నత పాఠశాలలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.20వేలు తీసుకొని మోసం చేశారు. ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేయగా మోసం చేసిన వ్యక్తులను కాసనగోడు గ్రామంలో అరెస్ట్ చేసి నకిరేకల్‌లో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ధాన్యం దొంగిలించిన నిందితుల అరెస్ట్

రోడ్డు మీద ఆరబెట్టిన వరిధాన్యాన్ని దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను మండల పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన సంపంగి ఐలయ్య, సంపంగి కరుణాకర్ వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్‌లు. ఇద్దరు కలిసి ఏప్రిల్ 17న మండలంలో భీమారం గ్రామంలో రైతులు రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాన్ని ట్రాక్టర్‌లో లోడ్ చేసుకొని వెళ్లారు. దొంగిలించిన ధాన్యాన్ని సూర్యాపేట మార్కెట్‌లో అమ్ముకొని డబ్బులు సంపాదిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు శనివారం పోలీసులు భీమారం గ్రామశివారులో అరెస్ట్ చేసి వారి నుంచి స్వరాజ్ ట్రాక్టర్(టీఎస్05 ఈవీ 4791), రూ.19వేల నగదు స్వాధీనం చేసుకుని నిందితులను నకిరేకల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వ్యక్తి అరెస్ట్.. రిమాండ్

నల్లగొండ : తన కారుతో ఆర్టీసీ సిబ్బందిని ఢీకొట్టిన వ్యక్తిని శనివారం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. టూటౌన్ ఎస్‌ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని బోయవాడకు చెందిన వరుణ్‌రాజ్ కొద్దిరోజులుగా తన కారుతో ఆర్టీసీ బస్టాండ్‌లోని హైదరాబాద్‌కు వెళ్లే ప్లాట్‌పాం వద్దకు వెళ్లి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులతో మాట్లాడుకుని తన కారులో హైదరాబాద్ తరలిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వరుణ్‌రాజ్ తన కారుతో బస్టాండ్‌కు వెళ్లి ప్లాట్‌పాం వద్ద కారు ఆపి ప్రయాణికులతో మాట్లాడుతుండగా అక్కడ విధుల్లో ఉన్న స్టేషన్ మేనేజర్ భువనగిరి నరేందర్ అతడిని వెళ్లిపోమని చెప్పాడు. దీంతో అతడు సిబ్బందిపై దౌర్జన్యం చేసి అతివేగంగా కారుతో బస్టాండ్ నుంచి బయటకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు స్టేషన్ మేనేజర్‌కు తగిలింది. దీంతో అతడు గాయాలపాలయ్యాడు. వెంటనే ఆర్టీసీ సిబ్బంది అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ మామిడిహాస్పేస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరుణ్‌రాజ్‌ను అరెస్టు చేసి కారును సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. కోర్టు అతడికి 14 నెలల రిమాండ్ వేసి జైలుకు పంపినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాల 2008–09 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు శనివారం స్థానికంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు పూలమాలలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రావుల శంకర్, ఆదె నాగరాజు, నాగరాజు, పాక మహేశ్, బండారు మహేశ్, నూతి నాగరాజు, చరణ్‌తేజ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కోటగిరి దైవాదీనం

నల్లగొండ టౌన్ : తెలంగాణ సమాచార కమిషనర్ల నియామకం కోసం గవర్నర్ వద్దకు పంపిన పేర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగిరి దైవాదీనం మాట్లాడుతూ.. సమాచార కమిషనర్లుగా రాజకీయాలకు అతీతంగా రాజకీయాలకు సంబంధం లేని వారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదే వినోద్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే సమాచార కమిషనర్లను న్యాయబద్ధంగా వ్యవహరించే వారిని నియమించాలని ప్రస్తుతం నియమించిన వారి విషయంలో మరోసారి పరిశీలన జరపాలని కోరారు. సమావేశంలో ఎండీ రజీవుద్దీన్, తలారి రాంబాబు, కట్టెల శివకుమార్, బండమీది అంజయ్య, కర్నాటి యాదగిరి, బైరు సైదులుగౌడ్, శ్రీనివాస్, రవీందర్, యాదగిరి, శోభ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.